
# నియమ పరీక్ష

పైడిపాటి సుబ్బరామశాస్త్రి



బ్రాహ్మణులధికంగా ఉండే గ్రామం కనుక, దానిని అగ్రహారం, అని వ్యవహరిస్తారే కాని, వాస్తవానికి అది జమీందారీ గ్రామం. ఒక పర్యాయం, ఒక జమీందారు తన తండ్రి తాతల పద్ధతిగా, గ్రామం వెలుపల మేనా దిగి గ్రామంలోకి రాకుండా సరాసరి మేనాను గ్రామంలోనికి పోనిమ్మన్నాడట! ఒక్కొక్క బ్రాహ్మణుడు, ఒక్కొక్క కొబ్బరిబొండం కానుకగా తీసుకువచ్చి మేనా నింపడంతో, జమీందారుగారు ఉక్కిరి బిక్కిరై, మేనాదిగి, గ్రామంలో నడువవలసి వచ్చిందిట! ఇది ఒకనాటి చరిత్ర.

ఆ గ్రామంలో విద్యావేత్తలలో, క్రమంగా, ఒకరిమీద ఒకరికి అసహనం ప్రబలింది. ఆచారం సన్నగిల్లడం ప్రారంభించింది. అల్లా కొంతకాలం సాగింది. ప్రస్తుతం ఒక కర్మిష్ఠి మాత్రమే ప్రాచుర్యంలోకి రావడంవల్ల, పలువురకు ఆయన అంటే అసహనం. పొరుగూరివారుకూడా ఆయనను గౌరవిస్తారు. సంపన్నుడు, ఆయన ఎవ్వరి జోలికిపోయే మనిషికాదు. వారి పూర్వులు యజ్ఞం చేసినవారవడంచేత ఆయన పేరు సోమయాజులుగా వాడుకలోకి వచ్చింది.

అసహనం ఎంతపని అయినా చేస్తుంది. ఆయన ఎక్కువసేపు ఇంట్లో కూర్చుని జపం చేసుకుంటే, ఆయన గంటన్నర ముక్కు పట్టుకు కూర్చుంటాడని, చాటుకుండా ఆక్షేపించడం ప్రారంభించారు కొందరు. ఎవరయినా భోజనానికి పిలిస్తే, వీధిలో వెళ్ళేటప్పుడు, పులి విస్తరాకులుకాని గుడ్డపీలికలుకాని, త్రొక్కితే తిరిగి స్నానం చేయవలసి వస్తుందని జాగ్రత్తగా అడుగులు వేసుకుంటూ ఆయన వెడతాడు. అందరి మోస్తరుగా సాఫీగా నడవకుండా, అంగలూ, పంగలూ చాపుకుంటూ నడుస్తాడని ఒక ఆక్షేపణ. అగ్ని కార్యాలు వగైరా అయిన తర్వాత, రెండు జాములతర్వాత భోజనం చేయడం ఆయన అలవాటు. ఇదంతా భేషజం అని, ఒక ఆక్షేపణ.

ఇవన్నీ బాధించేవికాదుకాని, శూద్రులచేత ఏదయినా పని చేయించుకొనికాని, భోజనం పెట్టడని, ఒక ఆక్షేపణఉంది. ఈ విచిత్రమైన నియను రహస్యం ఎవ్వడో కనిపెట్టి, మరొకడికి ఊదాడు. అంతే! అంటుకుపోయింది. "ఇది నిజమా?" అని, ఒక అభాందురాయి సోమ౦ు జులును నిగ్గదీసి అడిగాడు. ఆయన నసిగాడు. అతడు ఖాయం చేసుకుని ఊరంతా వ్యాపింపజేశాడు. "ఇదేం నియమం! పిచ్చి నియమం. మనం ఉన్నది శూద్రరాజ్యంలో అయితే,ఇల్లాంటి చేదస్తాలు పెట్టుకుంటే, ఎప్పుడోకప్పుడు ప్రాణం మీదికి వస్తుంది. ఈయన కారణంగా, వారందరు బ్రాహ్మణులనూ ద్వేషిస్తారు" అన్నాడు, ఒక వృద్ధుడు. ఒక అసహనపరుడు, దీనిని జమీందారు దృష్టికి తీసుకు వెళ్ళాడు. "నా జమీందారీలోనే అంత చేదస్తపు బ్రాహ్మణుడున్నాడా? నేను చతుర్థ కులజుణ్ణి! నాకు కూడా పని చెప్పే అన్నం పెడతాడా?" అన్నాడు. "అంతే అనుకోవాలి" అన్నాడాతడు.

"అయితే, పరీక్షిస్తాను!', అన్న మాటలు అప్రయత్నంగా వెలువడినై.

"ప్రభువులు చక్కగా సెలవిచ్చారు, ఈ గర్విష్ఠ నైష్ఠికుడు తానే బ్రాహ్మణుడైనయట్లు, మేమంతా కానట్లు, మా ప్రాణం తీస్తున్నాడు. తమరాపనిచేస్తే గ్రామానికి గొప్ప ఉపకారం చేసినట్లు!" అన్నాడు, సవినయంగా అసహనపరుడు.

* * *

ఠాణేదారు ద్వారా సోమయాజులుకు కబురు అందింది—ఫలానా రోజున, జమీందారు గారు వారి యింటికి వచ్చి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, భోజనం కూడా చేస్తారని. సోమయాజులుకు పచ్చి వెలక్కాయ గొంతుకను పడ్డట్లయింది. జమీందారుగారు స్వయంగా కబురుచేస్తే భోజనం పెట్టనని ఎట్లా అనగలడు? తన నియమం ఎల్లా వదులుకోగలడు?

ఊళ్ళో కొందరు అసహనపరులకు కడుపులో అరటిపళ్ళు పిసికినట్లుగా అయింది, ఈ వార్త. పిచ్చి బ్రాహ్మణుడు, కత్తి నాగటి సందున పడ్డాడనుకున్నారు కొందరు. ఠాణేదారు చెప్పిన గుర్తుల ప్రకారం, సోమయాజులుగారి వాకిట ముందు మేనా దింపారు, బోయీలు. తర్వాత ప్రక్కనే చెరువు కట్టన చెట్ల నీడకు ఖాళీ మేనాను తీసుకుపోయారు. జమీందారుగారు మేనా దిగినప్పుడు ఠీవిగా నిలబడ్డారు. ప్రక్కన గ్రామస్థులు నడుముకు ఉత్తరీయాలు చుట్టుకొని వినయంగా నిలబడ్డారు. పిల్లలు గుమిగూడి "మనఊరు మేనా వచ్చింది" అని చెప్పుకున్నారు. సోమయాజులు జమీందారుకు స్వాగతంచెప్పి లోపలకు ఆహ్వానించాడు. వచ్చిన వెంటనే ఆయన కొడుకు తలుపు గడియపెట్టేశాడు.

లోపలకు రావాలనుకున్నవాళ్లకు కసకసగా ఉంది. "తన యింటికే మహా, జమీందారు

డా. కె.యల్. నారాయణ
వైద్యాచార్య
చర్మవ్యాధులకు, స్త్రీల వ్యాధులకు, పక్షవాతం, సుఖ వ్యాధులకు, సెక్సు, నరముల బలహీనతలకు, ఆయుర్వేద చికిత్స.
పోస్టుద్వారా చికిత్స కలదు.
లక్ష్మీ కుమారి క్లినిక్,
మెయిన్ రోడ్, తెనాలి.




మయోస
మయోస అనే రూ.2. ధరగల పాకెట్‌లోని పరిమళద్రవ్యాన్ని గ్లాసునీటిలో కలిపితే తయారయే రూ.30. విలువ చేసే అద్భుత్తమైన షాంపూను మీరే స్వయంగా చేసుకోవచ్చు. దీనితో సుఖంగా అనేకసార్లు తలంటుకోవచ్చు. నాలుగు కుంకుడుకాయలకన్నా చాలా చౌక. అన్నిషాపులలో దొరుకును. మీషాపువారికి మాకిచ్చి పంపండి కు వారు సప్లయి చేయగలరు. పట్నంవారిపంపిణీదార్లు, డీలర్లుకావాలి. త్వరపడండి. దేశసేవ, హైదరాబాదు, 500890.

ముస్తాబులో మార్పు!
సరిక్రొత్త ఆకర్షణీయమైన సీసాలలో
లోధ్ర
హానిరహిత ప్రకృతి సిద్ధమయిన ఆరోగ్యమును స్త్రీలకు 80 సంవత్సరములుగా ఇచ్చుచున్నది.
ఉచిత వైద్య సలహాకు ఈ కూపనును పూర్తిచేసి మీ జాబుతో పంపండి.
పేరు: ______________________
విలాసము: ___________________
______________PIN________
ఏజంట్లు:
సీతారామ్ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్,
విజయవాడ – సికిందరాబాద్
కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14




ఒక్కోసారి తలనొప్పి మళ్ళీ తిరిగి వస్తుంది...



హాయిని కలిగించే
జిందా బామ్‌తో, తలనొప్పిని
తిరిగి వెనక్కి పంపించేయండి
జిందా బామ్
మీ ఒంటి నొప్పులు, బెణుకులు, వాపులు
అన్నిటినీ నివారించేది, ఎదురులేనిది.




# నియమ పరీక్ష

వచ్చాడని విడిసిపాటు! ఊరంటే బొత్తిగా లక్ష్యంలేదు.'' అన్నాడొక గ్రామస్థుడు, అసహనపరుడు.

''ఇది ఆయన యింట్లో కార్యంకాదు. మనలనేమీ మేళతాళాలతో పిలువలేదు. ఏదో ప్రసాదం తినిపోదామని, జమీందారు భక్తిశ్రద్ధలతో వారింటికివస్తే, మనం అంతా ఆ యింట్లో చేరబడి తిరుణాల చేయరాదు. అది వారిద్దరికి సంబంధించిన వ్యవహారం'' అన్నాడొకడు.

''అసలు జమీందారు వారింటి కెందుకొచ్చాడో, కథ ఏమిటో, కమామిషు ఏమిటో ఈ బ్రాహ్మడికి తెలియదురోయ్'' అన్నాడొకడు.

''ఏమయినా ఇది గ్రామ వ్యవహారం కాదు. మనకిక్కడ స్థానం లేదు. వెళ్ళిపోవడం మంచిది'' అన్నాడింకొకడు.

మొత్తంమీద ఎవరి దారిని వారు వెళ్ళిపోయారు.

* * *

సోమయాజులువి ఒకే ఆవరణలో ఉన్న రెండు గృహాలు. ముందు ఉన్న ఇంట్లో పెద్ద హాలు, వెనుక ముందు, వసారాలు ఉన్నవి. దానికి వెనుకనున్న గృహం కూడా ఇంచుమించుగా అంతదే. అందులో పాకశాల, దేవతా గృహం ఉన్నవి. భోజనాలన్నీ అక్కడే. జమీందారు రాక విని, దేవతా మందిరాన్ని ముందు గృహంలో హాలులోకి తరలించాడు. పూజ, అభిషేకం, అన్నీ ఇక్కడే ఏర్పాటు చేశాడు. అభిషేకం సమంత్రకంగా పూర్తి అయింది. పూజ ప్రారంభం అయింది. ఆయన శ్రద్ధా భక్తులకు జమీందారు ఆశ్చర్యపోయాడు. తానుకూడా తన్మయస్థితిలోనే ఉండిపోయాడు. మధ్యాహ్నం ఒంటిగంట అయినా, జమీందారు ఇంటి దగ్గర క్షీరం సమృద్ధిగా తీసుకురావడంచేత, ఆకలి కాలేదు. గోడను ఆనుకుని తివాచీమీద అల్లాగే చూస్తూ కూర్చున్నాడు.

ఇంతలో సోమయాజులు అవతల ఇంట్లో ఉన్న భార్యను పిలుస్తూ, ఒక కేక పెట్టాడు. పలికినట్లు లేదు. పిల్లవాణ్ణి పేరుతో పిలిచి కేకపెట్టాడు. సమాధానం లేదు.

''ఒక్కరూ పలుకలేదు. నేను పూజలో నుంచి లేవడానికి వీలులేదాయె. పూలబుట్ట నాకు చేతికందే దూరంలో అయినాలేదు'' అని, బిగ్గరగా సణిగాడు.

జమీందారుకు ఎదురుగా కుర్చీపీటమీద పూలసజ్జ కన్పిస్తోంది.

''నేను ఇవ్వవచ్చునా? ఇస్తే తమకు పనికివస్తుందా?'' అన్నాడు, జమీందారు.

''అయ్యో! ఎంత మాట! తమరా!'' అన్నాడు, సన్నగా.

''ఫర్వాలేదు. దైవకార్యం కదా !'' అని, లేచి, పూలబుట్టను దగ్గరగా ఉంచాడు. సోమయాజులు దానిపై తమలపాకుతో నీళ్ళు చల్లి, పూజ కొనసాగించి ముగించాడు. అవసర నైవేద్యం పెట్టాడు. తీర్థం ప్రసాదం తాను గ్రహించి, తర్వాత జమీందారు కిచ్చాడు; ఆశీర్వదిస్తూ.

తిరిగి ఇంట్లోకి ఒక కేకపెట్టాడు. కొడుకు వచ్చాడు.

''వసారలో తఖ్తా బల్లమీద జమీందారు గారికి ఆ తివాసీ వేయమన్నాడు'' కొడుకు వేశాడు. అక్కడ తాను కూర్చోవాలి కాబోలునని జమీందారు వెళ్లి కూర్చున్నాడు. వెంటనే తలుపువేసి ''మహా నైవేద్యం తీసుకురండ్రా !'' అని, అరిచాడు. వచ్చినట్లు గుర్తుగా గంట మ్రోగింది. తర్వాత ఆ మహానైవేద్యాన్ని అవతల ఇంట్లోకి తీసుకు వెళ్లడం, తిరిగి తలుపులు తెరవడం జరిగింది. దేవాలయాలలో అల్లా జరగడం, జమీందారుకు తెలుసును కనుక దానిని గూర్చి ఆశ్చర్యపడలేదు.

వసారాలో జమీందారుగారికి భోజనం ఏర్పాట్లు ఘనంగా జరిగినై. షడ్రసోపేతమైన భోజనం. వెళ్లబోతూ, తాంబూలంలో నూట పదహార్లు ఉంచి తాంబూలం ఈయబోయాడు జమీందారు. భగవత్సన్నిధానంలోనే ఉంచండి – అని, హాలులో గర్భ గృహంలో ఉన్న ముక్కాలపీట వంకకు వేలు చూపించాడు.

''పూజ చూశాం, ప్రసాదం స్వీకరించాం, సంతోషమయింది'' అన్నాడు, జమీందారు. ''ఈశ్వరుడే మిమ్మల్ని ఇక్కడకు రప్పించాడు. లేకపోతే మా గృహంలో తమవంటి వారెందుకు అడుగుపెడతారు !'' అన్నాడు, సోమయాజులు, సెలవు తీసుకుంటూ.

తలుపులు తెరువబడినై. వీధిలో జమీందారు రాక కెదురుచూస్తున్న బ్రాహ్మణులకు తలకొక రూపాయి యిచ్చాడు. దగ్గఱలోనే ఉన్న మేనా దగ్గఱకు వెడుతూ ఉంటే ''మీకేమయినా పని చెప్పాడా, మా సోమయాజులు ?'' అని, సన్నగా అడిగాడు, అసహనపరుడు. జమీందారు తల అడ్డంగా త్రిప్పి, మేనా ఎక్కాడు.

అతగాడు ఊళ్లోకి ఉత్సాహంగా వచ్చాడు. నడిబజారులో రంకెలు వేయడం ప్రారంభించాడు. ''శూద్రులకు పని చెప్పకుండా, అన్నం పెట్టననే వ్రతం ఉన్న సోమయాజులు, ఏ పనీ చెప్పకుండా జమీందారుకెల్లా అన్నం పెట్టాడు ? మొత్తం లావయితే, కులం అక్కర్లేదనేగా ! ఆయనకు పని చెబితే, పీకె కత్తిరించుకుపోతుందని, కుక్కినపేనల్లే అన్నంపెట్టి పంపించాడు ! ఏమి సోమయాజులు ! భాగ్యవంతుడికొక న్యాయమూ, పేదవాడికొక న్యాయమూనా ? ఇదేనా బ్రాహ్మణత్వం !'' అన్నాడు.

''ఏమీ పని చెప్పలేదని జమీందారుగారు నీకు నోటితో చెప్పారా ?'' అని, ప్రశ్నించాడొక వృద్ధుడు.

''నోటితో చెప్పడంకంటె ఎక్కువ ! తల అడ్డంగా త్రిప్పేశాడు !''

''అల్లాగా ? నియమం నియమమే! ఇక్కడ సడలించుకున్నాడు. ప్రాణవిత్త మానభంగమందు అసత్య మాడవచ్చునని శుక్రాచార్యులు చెప్పినట్లుగా'' అన్నాడా వృద్ధుడు.

* * *

జమీందారు తన వెంపు జేరుకున్నాడు. ఊళ్లోలేని దివాన్ వెంటనే వచ్చి దర్శనం చేసుకున్నాడు. జమీందారు తన ప్రయాణం సంగతి చెప్పాడు. దివాన్ నవ్వి ఊరుకున్నాడు.

''దివాన్ జీ ! అల్లా వెళ్లడం మంచిది కాదంటారా ?''

''నేను బ్రాహ్మణుణ్ణే కదా ! ''

''మా దివాన్ మాటల మీద మాకు విశ్వాసం. అల్లా పరీక్షించకూడదా ?''

''పరీక్షలో ఏమి తేలింది ? దాని వలన ప్రయోజనం ఏమి కలిగింది ?''


''సోమయాజులు గారి కల్లాంటి నియమమే లేదనితేలింది. అల్లా తేల్చుకోవడమే ఒక ప్రయోజనం. అది ఒక సరదా.''

''కర్మిష్ఠులతో చెలగాటం ఏమిటి ? వారు మీకు కూడా పనిచేయనిదే అన్నం పెట్టమని అన్నారనుకోండి! గ్రామస్థులయెదుట అవమానం భరించేవారా, లేదా, వారిని శిక్షించేవారా ?''

జమీందారు నిరుత్తరుడయాడు.

''మీరు చెప్పింది ఆలోచించవలసి ఉండెను. కాని అదృష్టవశాత్తు సుఖాంతమే అయింది. కాని వాది తొందరపాటు చర్యే.''

''ఎవరి నియమాలు వారివి, వానికి పరీక్ష ఎందుకు ? ఆ నియమంవల్ల ఇతరులకు నష్టం కలిగితే అప్పుడు దానినిగూర్చి విచారణ చేయవలసి వస్తుంది'' జమీందారు మాట్లాడలేదు.




ADD NO.
CL. NO ..............
LANGUAGE ..............
DATE.





## నియమ పరీక్ష

''వారు భోజనం చేసిన తర్వాత మీకు వడ్డించారా ? లేక తమకేముందు వడ్డించారా?''

''వారు భుజించిన తర్వాతే. నేనే వారిని ముందు భోజనంచేయమని చెప్పాను.''

''ఒక ధర్మ సంకటంలో నుండి వారిని తప్పించారు''

'ఆదేమిటి ?''

''బ్రాహ్మణుల ఇళ్లల్లో ఆచారాలు ఆశ్చర్య కరంగా ఉంటవి. మీరు ఆ వంటలో ముందు భోజనంచేస్తే అది పాత్రోచ్ఛిష్టం అవుతుంది. ఆ వంట వారికి పనికిరాదు. ఆ వంటలో మీకు వడ్డించకుండా, విడిగా మీ కోసం ప్రయత్నం చేస్తే, అది భగవత్ప్రసాదం మీకు పెట్టినట్లు కాదు''.

''అంతా గందరగోళంగా ఉంది.''

''నియమాలు కొన్ని కులాలకు సంబంధించినవిగా ఉంటాయి. వారి వంటశాలలో వారితో పాటు కాకుండా, వసారాలో బయట మీకు వడ్డిస్తే, అది ఆ గృహ నియమం అని అనుకోవాలి కాని, మిమ్మల్ని అవమానించడానికి అలా చేశారని అనుకోరాదుకదా !''

''సత్యం !''

''అల్లాగే, వ్యక్తులకు కొన్ని నియమాలు—వారు విధించుకొన్నవి — ఉంటవి. కొందరు సూర్యుని చూసికాని, భోజనం చేయరు. సూర్యుడంటే ఒక గోళం—అల్లాంటి నియమాన్ని విధించుకోవడం ఒక మూఢ విశ్వాసం అని, — ఆ నియమ శీలిని భోజనానికి మనం నిర్బంధించలేము.''

''అంతేకదా !''

''అల్లాంటిదే సోమయాజులుగారికి కూడా ఒక నియమం ఉందని అనుకుందాం. అది కులానికి సంబంధించినదే అయినా, అది ఇతరులను బాధించేదేమీకాదు. అది వ్యక్తిగత నియమం. శూద్రులందరినీ మా యింటిలో పనిచేస్తే మీకు భోజనం పెడతాను రమ్మని ఆయన 'టముకు' వేయలేదు. అల్లా అందరికీ ఆయన భోజనం పెట్టలేదుకూడా ! వారి యింట్లో భోజనం కావలసిన మనిషి మాత్రం వారి నియమం పాటిస్తాడు. పాటించనంటాడూ, అతనికి పనీ లేదు భోజనములేదు. ఇది యిష్టాయిష్టాలకు సంబంధించిన విషయమేకాని, నిర్బంధం కాదు. కాని ఆ సోమయాజులు విధించుకున్న నియమానికి భంగం కలిగితే మాత్రం, ఆయన బాధ పడతాడు. అలా బాధించడంవల్ల మనకు వచ్చే ప్రయోజనంలేదు. అది వ్యక్తిగత నియమమే కాని, కులద్వేషం కాదుకదా !''

''నేను ఇంతగా ఆలోచించలేదు. నావల్ల ఆ బ్రాహ్మణునికి మనస్సులో బాధకలిగిందేమో!'' అన్నాడు, జమీందారు.

''ఇంతటి ఆర్ద్ర హృదయులకు వారిని పరీక్షించాలనే సంకల్పం కలగడం ఆశ్చర్యకరం నిజంగా ఆ సోమయాజులుగారికి అంత కఠోర నియమమే ఉంటే, పీక తెగిపోయినా సహిస్తాడు కాని, నియమం వదలుకోలేడు. మీకు భోజనం పెట్టాడు అంటే, ఏదో ఒక పని మీకు చెప్పే ఉంటాడు. ఏకాదశీవ్రత నియమం ఉన్నవాడు, బలవంతాన నోట్లో అన్నం కుక్కితే సహిస్తాడా? అల్లాగే ఎవడూ నియమ భంగాని కంగీకరించడు.''

''నాకు పని అయితే చెప్పలేదు, కాని—''

''కాని — ?''

''నా అంతట నేనే ఒక పని చేశాను !''

''ఏమి చేశారు, మహాప్రభో! సెలవీయండి !''

''ఆసనంనుండి లేచి పూలబుట్ట అందించాను'' అంటూ, జమీందారు జరిగినదంతా చెప్పేశాడు.

దివాన్ పకపకా నవ్వాడు.

''స్వామీ ! తమ వంటివారు వచ్చిన తరుణంలో ఆ గృహస్థు పిలిస్తే, భార్య పలుకకుండా ఉంటుందా ? పుత్రుడు పలుకకుండా ఉంటాడా? వంటశాల, లేక అందని దూరంలో లేదు కదా ! నైవేద్యం తీసుకురమ్మంటే వచ్చినవారు ముందు మాత్రం ఎందుకురారు ? సోమయాజులుగారు పూలబుట్టను తనకు అందనిదూరంలో కావాలనే ఉంచి ఉంటారు. నైవేద్యం పట్టుకు రమ్మన్నప్పుడుతప్ప మిగిలిన పిలుపులకు పలుకవద్దని కూడా భార్యాపుత్రులతో ముందే చెప్పిఉంటారు. తాను మీకు పని చెప్పినట్లుగా కాకుండా, మీ అంతట మీరే పనిచేయడానికి వీలుగా గొణుగు కొని ఉంటారు. మీ దృష్టి పూజమీద ఉన్నది కనుక, అది దైవకార్యంకనుక, ఆ సందర్భంలో తమరు పనిచేస్తున్నట్లుగా తమరు అనుకొని ఉండరు. తర్వాతకూడా ఇది చిన్నవిషయం కనుక తమకు జ్ఞాపకమూ ఉండి ఉండదు. ఇప్పుడు ప్రసంగంలో జ్ఞాపకానికి వచ్చింది !'' అన్నాడు, దివాన్.

''ఎంతపని చేశాడు, బ్రాహ్మడు ! మీరు విప్పిచెప్పిన తర్వాత, అంతా సరిపోయింది. నాచేత కూడా పని చెప్పకుండా పని చేయించాడు. నేను అది పని అని అనుకోలేదు'' అని, పకపకా నవ్వాడు, జమీందారు.

''పాటు చేసే వాళ్లు వస్తే, వాళ్లచేత కట్టెలు కొట్టించేవాడు. తమరు సుకుమారులు కనుక మీ చేత సుకుమారమైన పనిచేయించాడు, దేవతా కైంకర్యంగా''

''నిజం. నియమాన్ని పరీక్షించాను. నేనే నెగ్గానను కున్నాను. కాని— ''

''ఆ పైన తమరు మాట్లాడవద్దు,అంతా మరచిపొండి. మనము మాట్లాడవలసిన రాచ కార్యాలు చాలా ఉన్నాయి. ఆ బ్రాహ్మడి గొడవ మన కెందుకు !'' అన్నాడు, దివాన్. ★